# భూపాలపల్లి జిల్లాలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి

**బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫామ్లు అందజేయాలి**
**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**





జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వుదయం జిల్లా ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇంటింటికి బిఎల్వోలు పంపిణీ చేసే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ పై ప్రజలలో నెలకొన్న అపోహలను తొలగించడానికి ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా బిఎల్ఏ -1 సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక వాలంటీర్లకు ఎస్ఐఆర్ పై నిర్వహించిన ఓరియంటేషన్ ప్రజెంటేషన్ శిక్షణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి -108 నియోజకవర్గంలోని జామా మస్జిద్ లో, మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామ మస్జీద్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై యావత్తు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు బిఎల్ఓ లు అందించే ఎన్యుమరేషన్ ఫారాలు సక్రమంగా నింపి వారికి అందజేయాలన్నారు. ఎవరికైనా ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన అంశంలో సందేహాలు ఉంటే మహాదేవపూర్ లో, భూపాలపల్లి లో తమ వాలంటీర్లు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బి ఎల్ ఎ-2 లుగా కొంతమందిని ఎంపిక చేసి వారికి ఐడి కార్డులను సైతం జారీ చేశామన్నారు. ఎస్ ఐ ఆర్ పై నిర్లక్ష్యాన్ని నిర్లిప్తతను వీడి కేంద్ర ఎన్నికల సంఘం సూచిస్తున్న మేరకు ఎన్ని మరియు తీసుకొని వాటిని నింపి బిఎల్ఓ లకు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మస్జిద్ కమిటీ అధ్యక్షుడు వలి హైదర్, సభ్యులు సాదిక్ పాషా, వలి పాషా, మహమ్మద్ షాహ్, షాజహాన్, మహాదేవ్ పూర్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు ముజఫ్ఫర్ ఖాన్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అమినోద్దీన్, సాజిద్, అన్వర్, రహ్మతుల్లా ఖాన్, సలీం ఖాన్, ట్రైనర్ సయ్యద్ తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ఘనంగా 10వ ఇన్‌స్టాలేషన్ మహోత్సవం**
**అధ్యక్షుడిగా పైడి మారుతి**




ధర్మపురి,జూన్28(వుదయంప్రతినిధి):ధర్మపురి మండల కేంద్రంలోని పాలేపు గణేష్ ఫంక్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మపురి డిస్ట్రిక్ట్ 320 +,రీజియన్ -×ఒ, జోన్-×× 10వ ఇన్‌స్టాలేషన్ నూత న కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్స వం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా, ఇన్‌స్టాలేషన్ అధికారిగా లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ నాడిపల్లి వెంకటేశ్వర రావు హాజరై, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మపురి లయ నిస్టిక్ సంవత్సరం 2026-27 కు గాను నూతన బాధ్యత లు స్వీకరించినఅధ్యక్షుడు పైడి మారు తి,కార్యదర్శి జనార్దన్ సింధే,కోశాధికారి అప్పాల రాజ లింగం. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లా డు తూ గతంలో ధర్మపురి లయన్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది నిరుపే దలకు ఉచిత కంటి ఆపరేషన్లు విజయవం తంగా నిర్వహించా మని గుర్తుచేశా రు. వరదలు వచ్చిన క్లిష్ట సమయాల్లో ఎన్నో కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించి ఆదు కున్నాం. కరోనా కష్టకాలంలో లయన్స్ క్లబ్ చేసిన సేవలు అనన్యసామాన్యం. సమాజం లో వెనుకబడిన పేదవారికి, ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో ధర్మపురి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుం టుంది. అని వారు పేర్కొన్నారు. తమకు ఈ సేవా కార్యక్రమాలను ముందుకు తీసు కెళ్లేందుకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదా లు తెలియజేశారు. నూతనంగా ఏర్ప డిన కార్యవర్గం కూడా అదే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తుందని,సమా జంలో ఒక బాధ్యతగల పౌరులుగా సామా జిక కార్యక్రమాల్లో చురుగ్గా భాగ స్వామ్యం కావడమే తమ ప్రధాన ధ్యే యమని స్పష్టం చేశారు. వెల్లు వెత్తిన శుభాకాంక్షలునూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ధర్మపురి మండల లయన్స్ క్లబ్ సభ్యులు,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు భూమేష్, తాటిపాముల వినోద్ కుమా ర్,ఇనిగంటి వినోద్ రావు, గుణిశెట్టి రవీందర్,డా. ఇందారపు రామకృష్ణ, మామిడాల సర్జారావు,రంగ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




# మంథనిలో ఘనంగా పై నెట్వర్క్ దినోత్సవం

**-సంబరాలు జరుపుకున్న పయనియర్స్**

మంథని, జూన్ 28: జి సి వి పై నెట్వర్క్ దినోత్సవం మంథనిలో ఆదివారం పయనియర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయనిర్ బండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పై 2 డే అనేది పై నెట్వర్క్ కమ్యూనిటీ జరుపుకునే ఒక ముఖ్యమైన వార్షికోత్సవం అన్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ 28న దీనిని నిర్వహిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పయనియర్స్ తూర్పాటి రాము, పెండ్యాల రామ్ కుమార్, కోలేటి శ్రీనివాస్, నారమల్ల కృష్ణ, కాసు సమ్మయ్య, దాసరి ధర్మేందర్, గంధం అంజి బాబు, వేల్పుల గట్టయ్య, చింతకింది చరణ్, బోడ్డేల రవి, మంతెన రాజేశం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని నుంచి తరలివెళ్లిన ఉద్యమకారులు

**ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి: డా. కావటి సతీష్ యాదవ్**



మంథని, జూన్ 28 తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం సభలో పాల్గొనేందుకు మంథని నుంచి పలువురు ఉద్యమకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ కావటి సతీష్ యాదవ్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని కోరారు. ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ తక్షణమే స్పందించి కాలయాపన లేకుండా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు, గౌరవం, తగిన భృతి కల్పించేలా సిఫారసులు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారి సంక్షేమం కోసం మరింత చొరవ చూపాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యమకారుల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తోకల మల్లేష్, మిరాల రాంరెడ్డి, సాదుల శ్రీను, కాసిపేట మల్లేష్, ఎస్కే ముజీబ్, మధుకర్ రెడ్డి, కోరవేన కుమార్, అరెల్లి సురేందర్, ముత్తినేని నరేష్, తిరుపతి, రవి, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

# జులై 2న ఉప్పల్ భగాయత్‌లో ఉద్యమకారుల భూ పోరాటం

**ధర్మపురిలో గోడపత్రిక ఆవిష్క రణ**



ధర్మపురి,జూన్ 28(వుదయం ప్రతినిధి):తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం,హక్కుల సాధన కోసం జులై 2వ తేదీన హైదరాబాద్ లోని ఉప్పల్ భగాయత్‌లో నిర్వ హించనున్న ఉద్య మకారుల భూ పోరాట కార్యక్రమానికి సంబంధిం చిన గోడపత్రికను ఆదివారం శ్రీలక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రవి, కోస్న అనంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారు ల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే. పద్మ సం యుక్తంగా ఈ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితా లను ధారపోసిన ఉద్య మకారు లకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇస్తామన్న 250 గజాల భూమి విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వ కుంట్ల కవితక్క ఆధ్వర్యంలో జులై 2న ఉప్పల్ భగాయత్‌లో జరిగే ఈ భూ పోరాట మహాధర్నాకు ఉద్యమకారు లు,యువత,మహిళలు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు, ప్రముఖ ఉద్యమ నాయకులు పోతు కన కయ్య,దుస్స. రవీందర్,సయ్యద్ రజాక్,దేవా,అనసూర్య,అవదుర్తి కళావతి, బొమ్మిడి లక్ష్మి, నీలగిరి రాజేందర్ రావు,బేతి శ్రీధర్, మొహ మ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా అంబేద్కర్ స్మరణ

**సామాజిక మార్పుకు విద్యే ప్రధాన ఆయుధం**
**జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్**




ధర్మపురి,జూన్ 28:(వుదయం ప్రతినిధి) ధర్మపురి పట్టణంలో అంబేద్కర్ సం ఘం మండల అధ్యక్షుడు అరికిల్ల సతీష్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్య క్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి జగి త్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పుకు విద్యే ప్రధాన ఆయుధమని, సమాన త్వం, సా మాజిక న్యాయం కోసం అంబేద్క ర్ చేసిన సేవలు చిరస్మర ణీయమని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ముడుసుల. ప్రశాంత్, ఒజ్జాల. లక్ష్మణ్ దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి పారపెల్లి రాజమల్లయ్య, గౌరవ అధ్యక్షులు మొలుగూరి రాజన్న, రాగుల కాంతన్న, అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ముడిమడుగు శంకర్, కార్యదర్శి సిగిరి దాస్, మాల మహానాడు మండల అధ్యక్షుడు అనంతుల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ తరాల కార్తీక్, దొనకొండ నరేష్, కాంగ్రెస్ నాయకులు కస్తూరి శ్రీనివాస్, గడిపెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**పీవీ ఆశయాలతోనే తెలంగాణ అభివృద్ధి: కాంగ్రెస్ నాయకులు**



మంథని, జూన్ 28 (వుదయం ప్రతినిధి):మంథనిలోని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఎలక్ట్రిసిటీ బోర్డు సభ్యుడు శేషిభూషణ్ కాచే, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల ప్రవీణ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి పదవిని అలంకరించిన తొలి, ఏకైక తెలుగు వ్యక్తిగా పీవీ నరసింహారావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు నాంది పలికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దార్శనిక నాయకుడిగా పీవీ సేవలను కొనియాడారు. మంథని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా, అనంతరం దేశ ప్రధానమంత్రిగా ఎదిగి మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం విజయవంతంగా నడిపిన గొప్ప నాయకుడిగా గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేయడం గర్వకారణమన్నారు.

పీవీ నరసింహారావు చూపిన దూరదృష్టి, అభివృద్ధి భావజాలాన్ని స్ఫూర్తిగా తీసుకుని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణకు భారీ పెట్టుబడులు ఆకర్షిస్తూ, పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. పీవీ కలలు కన్న అభివృద్ధి తెలంగాణలో, ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో సాకారమవుతోందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ, ఆకుల కిరణ్, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొటారి బాపు, అయిలి శ్రీనివాస్, మంథని సత్యం, మోహన్ యాదవ్, సమ్మయ్య, రమేష్‌బాబు, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# తాడిచర్లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బండి స్వామి



మల్హర్‌రావు, జూన్ 28 (వుదయం ప్రతినిధి):మల్హర్‌రావు మండల కేంద్రం తాడిచర్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బండి స్వామి ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా వైద్య, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి స్వామి, వైద్యాధికారి డాక్టర్ వినయ్, సూపర్వైజర్ రాధా, ఏఎన్ఎం సాధన, రెండో వార్డు సభ్యురాలు పైడాకుల దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆశా వర్కర్ ఇందారపు రాజేశ్వరి, అంగన్వాడి ఆయా తాండ్ర స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**దుబ్బపల్లి, కన్నాల గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాలను ప్రారంభించిన సర్పంచ్‌లు**



మంథని, జూన్ 28 మంథని మండలంలోని దుబ్బపల్లి, కన్నాల గ్రామాల్లో జాతీయ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాలను ప్రారంభించారు.

దుబ్బపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి--నరేష్‌రావు ప్రారంభించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, గ్రామంలోని ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా కన్నాల గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలియో రహిత భారత నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివారం బూత్‌లలో పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు సోమవారం,

మంగళవారం ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారని వైద్యాధికారులు తెలిపారు. దుబ్బపల్లి, కన్నాల గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కన్నాల గ్రామంలో ఏఎన్ఎం సరోజ, ఆశా వర్కర్ పోయిల పుష్పతో పాటు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలు, ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి: తీర్థాల కొమురెల్లి



మంథని, జూన్ 28 ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 617లో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీర్థాల కొమురెల్లి ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సర్వే నంబర్ 617లోని గుట్ట ప్రాంతంలో గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తవ్వి తరలిస్తున్నారని, అదే ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో మట్టిని డంపింగ్ చేసి గుట్టను చదును చేస్తూ భూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించకుండా మట్టిని ట్రాక్టర్లలో తరలించి విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మానేరు నది నుంచి కూడా అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, గనులు (మైనింగ్), పోలీసు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తీర్థాల కొమురెల్లి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, ప్రకృతి వనరులు, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## హెచ్ఎం ఒత్తిడితోనే అబద్ధం చెప్పాం: విద్యార్థుల తల్లిదండ్రులు

**తిమ్మాపూర్ హెచ్ఎం రాథోడ్ రాజుపై చర్యలకు డిమాండ్**



జన్నారం, జూన్ 27(వుదయం విలేఖరి) తిమ్మాపూర్ యూపీఎస్‌సీ పాఠశాలలో శనివారం జరిగిన సంఘటన పూర్తిగా అవాస్తవమని, ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు ఒత్తిడి వల్లే పిల్లలు అబద్ధం చెప్పారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో ఉపాధ్యాయుడు సురేందర్‌పై వచ్చిన 'బ్యాడ్ టచ్' ఆరోపణలను తల్లిదండ్రులు తీవ్రంగా ఖండించారు. పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత అసలు విషయం తెలిసింది. హెచ్ఎం రాథోడ్ రాజు విలేకరులు వస్తారు, సురేందర్ సార్ బ్యాడ్ టచ్ చేస్తున్నాడు అని చెప్పండి అని పిల్లలపై ఒత్తిడి చేశారు. దీంతో పిల్లలు భయపడి అబద్ధం చెప్పారని తల్లిదండ్రులు జునుగురి తిరుపతి, జాడి పద్మ, బోర్లకుంట పద్మ తెలిపారు. హెచ్ఎం చర్యల వల్ల మా కుటుంబం మానసికంగా కుంగిపోయింది. పిల్లలు స్కూల్‌కి వెళ్లడానికి భయపడుతున్నారు. స్కూల్‌లో ఏదైనా ఉంటే పై అధికారులకు చెప్పాలి. ఇలా పిల్లలను వాడుకోవడం నేరం. హెచ్ఎం రాథోడ్ రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బీఎల్ఏ సమావేశానికి తరలిన కాంగ్రెస్ నేతలు



జన్నారం, జూన్ 27(వుదయం విలేఖరి) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశానికి ఆదివారం ఉదయం జన్నారం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలనీ కోరారు. తరలి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అజ్మీర్ నందు నాయక్, జిల్లా కార్యదర్శి ముజఫర్ అలీ ఖాన్, పొనకల్ సహకార సంఘం చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మంద రాజేష్ తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

## దేవి విహార్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు





కామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డులో దేవి విహార్ ఫేస్ 2 లో శ్వాస చెస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత ఓపి, బీపీ, షుగర్, ఆక్సిజన్ స్థాయి పరీక్షలను నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయిక్రిష్ణ, కౌన్సిలర్ వంశీ, అంబీర్ మనోహర్ రావు, రాజేశ్వర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగా మద్యం సేవించిన 9 మందిపై కేసులు



జన్నారం, జూన్ 28(వుదయం విలేకరి) బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న 9 మంది వ్యక్తులపై జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నిషేధించబడిన నేరమని తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని ఎస్ఐ హెచ్చరించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పల్స్ పోలియో చుక్కల పంపిణీ



ఽకామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):-కామారెడ్డి పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చడంలో ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రభుత్వ సహకారంతో రోటరీ క్లబ్ నిరంతరం శ్రమిస్తూ, ప్రతి సంవత్సరం నిర్దేశిత తేదీల్లో పోలియో చుక్కలను అందిస్తూ వస్తోందని తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్, రోటరీ క్లబ్ ప్రముఖులు డాక్టర్ రవీందర్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్, సెక్రటరీ సబ్బని కృష్ణహరి, ట్రెజరర్ రమణ, పి.రాజనరసింహారెడ్డి, ధనంజయ్, సంతోష్, సీనియర్ రోటేరియన్లు పాల్గొన్నారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించలేకపోయిన తల్లిదండ్రులు సోమవారం కూడా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించవచ్చని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద మహిళ రేకుల షెడ్డు కూల్చివేసిన అధికారులు

**- తనకు సమాచారం ఇవ్వకుండానే కూల్చివేశారంటే ఆవేదన..**



జన్నారం, జూన్ 28(వుదయం విలేకరి) తను నిరుపేద మహిళ కావడంతోనే తన రేకుల షెడ్డును అధికారులు అక్రమంగా తొలగించారంటూ పోసవ్వ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం రోజున ఆమె మీడియాతో మాట్లాడుతూ..దస్తురాబాద్ మండలం బూత్కూరు గ్రామానికి చెందిన దుర్గం పోసవ్వ అనే దళిత మహిళనైనా నేను 15 సంవత్సరాల క్రితం భర్త మృతి చెందడంతో బతుకుదెరువు కోసం జన్నారం మండల కేంద్రంలోని అయ్యప్ప గుడి ఆవరణలో రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నానని తెలిపింది. 13 ఏళ్ల క్రితం జన్నారానికి వచ్చి అయ్యప్ప ఆలయ సమీపంలో రేకుల షెడ్డు వేసుకున్నానని పాత షెడ్డు శిథిలమవడంతో ఆరు నెలల క్రితం నాలుగు లక్షల రూపాయలు అప్పు చేసి నూతనంగా రేకుల షెడ్డు ప్రేవించుకున్నానని తెలిపింది. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేయగా, కుమారుడితో కలిసి కూలీ పని చేసుకుంటూ జీవిస్తోంది. ఈ క్రమంలో శనివారం ఉదయం స్థానిక పోలీసుల సహకారంతో రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు జెసిబితో వచ్చి, షెడ్డులోని సామాను గ్రామపంచాయతీకి తరలించి, షెడ్డును పూర్తిగా కూల్చివేశారు. పక్కింటి వారు ఫోన్ చేసి చెప్పడంతో వచ్చి చూసేసరికి షెడ్డు మొత్తం కూల్చేశారని, నేను దళిత మహిళను కావడం వల్లనే ఇలా చేశారని పోసవ్వ ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు వెంటనే స్పందించి తనకు నూతనంగా ఇల్లు నిర్మించి ఆదుకోవాలని ఆమె వేడుకున్నారు.

## రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ వీర శ్యాంసుందర్ 75వ జన్మదిన వేడుకలు.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 28.వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్‌లో రెవ. డాక్టర్ ఐజాక్ అధ్యక్షతన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ వీర శ్యాంసుందర్ 75వ జన్మదిన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్‌తో కలిసి పనిచేసిన పలువురు పోలీసు లా అండ్ ఆర్డర్ అధికారులు మాట్లాడుతూ, ఎస్పైగా తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి వివిధ జిల్లాల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు. పోలీసు శాఖలో వందమందిలో ఒకరు మాత్రమే ఇలాంటి వ్యక్తిత్వం కలిగి ఉంటారని ప్రశంసించారు. జన్మదిన వేడుకల్లో బంధువులు, స్నేహితులు శ్యాంసుందర్‌కు పాదాభివందనం చేసి, పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలను ఆరోగ్యంగా, ఆనందంగా జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్, రవీందర్, సువాసిని, అనిల్, రాణి, అజయ్, జ్యోతి, పద్మ, సుజాత, సుగుణ, ప్రభాకర్, బొక్క రంజిత్‌తో పాటు బంధువులు, స్నేహితులు, పలువురు అధికారులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ కట్టడాలపై చర్యలేవి ?

**రాజకీయ నాయకుల అండతో నే జాప్యమా ?**



మహాదేవపూర్ జూన్ 28(వుదయం ప్రతినిధి )ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం చేయడంలో రాజకీయ నాయకుల అండ ఉందా అంటూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆదివారం ప్రకటనలో ప్రశ్నించారు. జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడంలో ఆంతర్యమేమిటో అధికారులు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ భూమి అంటూ దీనిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చర్యలు తప్పవంటూ బోర్డు పెట్టిన అధికారులు అదే భూమిని రాజకీయ పలుకు బడితో కబ్జాకు గురై నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయని తెలిపారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు చేస్తున్న జాప్యం వల్లనే కబ్జా దారులు ధీమాగా ఉన్నారని, కళ్ళముందే నిర్మాణాలు చేస్తున్నా అధికారులు స్పందించక పోవడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో ఎవరైతే అక్రమంగా కట్టడాలు నిర్మించారో వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కలిసి ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఉండడానికి నీడ లేక ఎందరో పేద ప్రజలు ఒక్కో ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఇబ్బందులతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని, అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు విలువైన భూములు ఆక్రమించుకుని కట్టడాలు ఎలా నిర్మిస్తున్నారో అధికారులు జవాబు చెప్పాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు

## పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు.



ధర్మసాగర్ జూన్ 28 ( వుదయం ప్రతినిధి )ఈరోజు ధర్మసాగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ లో ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి- ఏలియా చేతుల మీదుగా పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పోలియో చుక్కలను వేయడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి ఏలియా మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో రాకుండా, తప్పకుండా చుక్కలు వేయించానని తెలిపారు. పోలియో కార్యక్రమంలో 218 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం .ప్రశాంతి, అంగన్వాడీ టీచర్ వసంత, భాగ్య, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, నిర్మల, సునంద పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జిల్లా కమిటీ ఏర్పాటు. జిల్లా అధ్యక్షుడిగా గజ్జల లక్ష్మణ్ ఎంపిక.



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్ ) అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ సమక్షంలో ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గజ్జల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా అనిశెట్టి సదాశివ్, కోశాధికారిగా మిట్ట దేవేందర్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా బొలిశెట్టి మహేష్‌తో పాటు పలువురు నాయకులను నియమించారు. మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా కుందారపు శంకరమ్మ, ప్రధాన కార్యదర్శిగా కచ్చకాయల జ్యోతి ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మున్నూరు కాపు సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## 98.1 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి



నాగిరెడ్డిపేట్, వుదయం నాగిరెడ్డిపేట్ మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. మండలంలోని 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో మొత్తం 2,635 మంది 0-5 సంవత్సరాల పిల్లలు ఉండగా, వారిలో 2,586 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. దీంతో ఇప్పటివరకు 98.1 శాతం కవరేజ్ సాధించినట్లు తెలిపారు. హైరిస్క్ ప్రాంతాల్లోని చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించామని పేర్కొన్నారు. ఇంకా మిగిలిన పిల్లలకు సోమవారం, మంగళవారం ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరై సహకరించారని చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో నర్సింగ్ చౌహాన్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన్ కుమార్, సూపర్‌వైజర్లు సునంద, సుభాషిణి, అనిల్ డేవిడ్, మురళీకృష్ణ, బాలకృష్ణ, అశ్వక్, పద్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ ఆయాలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఫాస్టాక్ పేరుతో మోసపూరిత వసూళ్లు

**- క్రిమినల్ కేసుకు సిద్ధమని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటన**



ఆదిలాబాద్, జూన్ 28(వుదయం విలేకరి)ఆదిలాబాద్ మార్కెట్‌లో వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకుని మోసపూరిత శిక్షణ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఘటనపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు దినేష్ మాటోలియా తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు "ఫా 23 సొసైటీ" పేరుతో ఖీబూ×లో రిజిస్ట్రేషన్ ఉందని తప్పుడు ప్రచారం చేస్తూ వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై వ్యాపారుల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ అంశంపై ఛాంబర్ తరఫున విచారణ చేయించగా, ఫా 23 నంబర్‌పై మహారాష్ట్రలో వేరే సంస్థ రిజిస్టర్ అయి ఉన్నట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు. దీంతో ఈ పేరుతో జరుగుతున్న కార్యకలాపాలు అనుమానాస్పదంగా మారాయని తెలిపారు. సొసైటీ ప్రెసిడెంట్ మోహన్‌పై ఇప్పటికే అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని, అందువల్ల ఆయన ప్రత్యక్షంగా కాకుండా తన ఏజెంట్ల ద్వారా ఈ వసూళ్లు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు.
ఈ విషయంపై ప్రశ్నించే వారికి ఒక కోటి రూపాయల పరువు నష్టం దావా నోటీసులు పంపిస్తున్నారని, తనకూ అలాంటి నోటీసు అందిందని దినేష్ మాటోలియా తెలిపారు. అయితే ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని, వాస్తవాలను బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. వ్యాపారులు ఇలాంటి మోసపూరిత సొసైటీల ఉచ్చులో పడకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రాబోయే ఆదివారం ఖీబూ× మరియు ఖీశీఖుజ పై వ్యాపారులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అలాగే హైదరాబాద్ నుండి ఖీబూ×/ఖీశీఖుజ నిపుణులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల రవీందర్, తానాజీ నిక్కమ్, అమిత్ జీవాని తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 28.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గీసుకొండ మండలంలోని పీడీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు మరో అడుగు..

**పరకాలలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం.**

**9వ వార్డులో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు.**



పరకాల, జూన్ 28 (వుదయం ప్రతినిధి):పరకాల పోలియో నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు బస్టాండ్ ఆవరణంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు అందజేసి, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారినీ మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించాలని నిర్వాహకులు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ శైలజ, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారులను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వుదయం జిల్లా ప్రతినిధి) చిన్నారులు పోలియో మహమ్మారి బారినపడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాలున్న ప్రతి చిన్నారికి తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాలున్న 34728 చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేసేందుకు 296 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

14 మొబైల్ టీములు ,14 ట్రాన్సిస్ట్ టీములు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 1184 మంది వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హైరిస్క్ ఉన్న 25 ప్రాంతాలను కూడా గుర్తించి 137 మంది చిన్నారులకు వాక్సిన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం ఏదేని అనివార్య కారణాలు కారణంగా పోలియో చుక్కలు వేయించలేకపోయిన వారి కోసం ఈ నెల 29, 30 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పక చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఒక్క చిన్నారిని వదలకుండా నూరు శాతం అందరూ పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తే లక్ష్యంగా తల్లిదండ్రులు ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యమే రేపటి దేశ ప్రగతికి పునాది అని, పోలియో మహమ్మారి బారిన పడకుండా ప్రతి బిడ్డను కాపాడుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఒక్క చిన్నారి కూడా తప్పిపోకుండా నూరు శాతం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు తల్లిదండ్రులు సమిష్టిగా నూరు శాతం పోలియో చుక్కలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పురం లో పోగొట్టుకున్న బంగారాన్ని అప్పగించిన పోలీసులు

**బాధితులుకు బంగారు ఆభరణాలు అందజేస్తున్న ఏ ఎస్ ఐ.మనోహర్ రావు**





పర్వతగిరి , జూన్ 28 ( వుదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని గణ్య తండాకు చెందిన అనిత, రవికుమార్ దంపతులు తమ ఇంట్లో పోగొట్టుకున్న బంగారాన్ని పర్వతగిరి పోలీసులు శ్రమించి రికవరీ చేసి, బాధితులకు విజయవంతంగా అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పర్వతగిరి సబ్ ఇన్స్పెక్టర్ భోగం ప్రవీణ్ ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. ఏఎస్సై మనోహర్ రావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ యూసుఫ్ బాధితుల ఇంట్లోనే క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. లోతైన విచారణ అనంతరం పోగొట్టుకున్న తొమ్మిది తులాల బంగారు ఆభరణాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ రోజు పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో రికవరీ చేసిన బంగారాన్ని బాధితులకు అధికారికంగా అందజేశారు. పోగొట్టుకున్న సొత్తును తక్కువ సమయంలోనే కనుగొని తమకు అప్పగించినందుకు బాధితులు పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్, ఏఎస్సై మనోహర్ రావు, హెడ్ కానిస్టేబుల్ యూసుఫ్ మరియు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమర్థవంతంగా పనిచేసి బంగారాన్ని అప్పగించిన పోలీస్ అధికారులను స్థానికులు అభినందించారు.

# కేయూలో భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు 105వ జయంతి వేడుకలు



హాసన్ పర్తి జూన్28 (వుదయం ప్రతినిధి): కాకతీయ విశ్వ విద్యాలయ పి.వి. నాలెడ్జ్ సెంటర్ లో డైరెక్టర్ డాక్టర్ వల్లకొండ సత్యనారాయణ అధ్యక్షతన భారత మాజీ ప్రధాన మంత్రి సంస్కరణల పితామహుడు, బహుభాషా కోవిదుడు పాములపర్తి వెంకట నరసింహారావు105వ జయంతి వేడుకలు పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ, పి.వి. నరసింహారావు భారతదేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఆయన ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ అభివృద్ధికి బలమైన పునాది వేశాయని తెలిపారు. పరిపాలనలో దూరదృష్టి, విజ్ఞానం, సమర్థత, భాషా పాండిత్యం కలిగిన అరుదైన నాయకుడు పి.వి. అని పేర్కొన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఓఎస్డీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ, పి.వి. నరసింహారావు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహానాయకుడని అన్నారు. విద్య, సాహిత్యం, విదేశాంగం, పరిపాలన వంటి అనేక రంగాల్లో ఆయన అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన పి.వి. నాలెడ్జ్ సెంటర్ డైరెక్టర్ డా. వల్లకొండ సత్యనారాయణ మాట్లాడుతూ, పి.వి. నరసింహారావు ఒక గొప్ప రాజకీయవేత్త మాత్రమే కాకుండా, సాహితీవేత్త, బహుభాషా కోవిదుడు, సంస్కరణల రూపకర్త అని అన్నారు. ఆయన ఆలోచనలు, పరిపాలనా విధానం, దేశాభివృద్ధికి చేసిన కృషిని యువత అధ్యయనం చేసి ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పి.వి. ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు, ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సురేష్ లాల్, ఈసీ సభ్యులు చిర్ర రాజు, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా. జి. కృష్ణయ్య, జర్నలిజం విభాగాధిపతి డా. సంగాని మల్లేశ్వర్, రిటైర్డ్ ప్రొ. హరిప్రసాద్, డా.సంకినేని వెంకట్, డా.నాగరాజ్ వడపెల్లిడా. బ్రహ్మం,డా.గోపినాథ్, డా.కల్లేపల్లి ప్రశాంత్, డా.జెట్టి రాజేందర్, అంకిళ్ల శంకర్, పొలిటికల్ సైన్స్ విభాగ అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పి.వి. నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.వి. దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

# పెద్ద పెండ్యాల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం.

ధర్మసాగర్ జూన్ 28 ( వుదయం ప్రతినిధి )ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలకు సౌకర్యవంతంగా మూడు పల్స్ పోలియో బూత్‌లను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఒకటి, మార్కండేయ దేవాలయం వద్ద ఒకటి, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటి ఏర్పాటు చేశారు. అలాగే కరుణాపురం గ్రామ ప్రజల కోసం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక పల్స్ పోలియో బూత్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద పెండ్యాల గ్రామ సర్పంచ్ తోట నాగరాజు ప్రారంభించగా, కరుణాపురం గ్రామ సర్పంచ్ రీనా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యుడు లింగారెడ్డి, గ్రామ పెద్దలు, పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డా. మహేందర్ రావు పుట్ట, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు సీతాదేవి, రజిత, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, అరుణాదేవి, నసీమా, స్వప్న, ఆశా కార్యకర్తలు మహేశ్వరి, రాణి, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పకుండా నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత.**



కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి )జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ )సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె .హరిత ఆదివారం రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును, ఇంటింటి సర్వే పురోగతిని, వివరాల నమోదు విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పకుండా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సక్రమంగా సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, ప్రతి దశలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఆర్ ఒ మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి, తహసిల్దార్ ఎం. మధుకర్ ,బిఎల్వోలు లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 28. పట్టణంలోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ తదితర పత్రాలను పరిశీలించారు.

నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించగా, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులు, సీటు బెల్ట్ ధరించని కార్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి ఐదుగురు నిందితుల అరెస్ట్

హాసన్ పర్తి జూన్28 (వుదయం ప్రతినిధి): హాసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి శివార్లలో పేకాట స్థావరం పై పోలీసుల దాడి చేసి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి నగదు మరియు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని జయగిరి గ్రామ శివారు బహిరంగ ప్రదేశంలో జూదం (పేకాట) ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడి చేసి అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు: 1. కుమార్ (41), నివాసం: మడిపల్లి, 2. రాజ్ కుమార్ (31), నివాసం: మడిపల్లి, 3. సంపత్ (39), నివాసం: జయగిరి, 4. సుభాష్ గౌడ్ (51), నివాసం: జయగిరి, 5. రాజ్ కుమార్ (52), నివాసం: జయగిరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు, నగదు రూ. 6,980/- మొబైల్ ఫోన్లు: 05, వాహనాలు: 02 బైక్ లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల పై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని సీఐ ఎ మహేందర్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ..., సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి జూద క్రీడల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నిండు ప్రాణానికి రెండు చుక్కలు



హాసన్ పర్తి జూన్28 (వుదయం ప్రతినిధి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 55, 66వ డివిజన్ లలో చిన్నారులకు వారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జననం నుంచి ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలనే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.

నిండు ప్రాణానికి రెండు చుక్కలుఅనే నినాదంతో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి హన్మకొండ జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో 55, 66వ డివిజన్ లలో 0 నుండి 5 సంవత్సరాల వరకు గల చిన్నారులకు తల్లిదండ్రులు వారి బాధ్యతగా పోలియో వ్యాక్సిన్ వేయించారు.

డివిజన్ లలో అంగన్వాడీ, ప్రభుత్వ హెల్త్ సెంటర్ లలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు సమన్వయంతో పల్స్ పోలియో వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొనారు.

# సోమారం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సోమారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్



పర్వతగిరి , జూన్ 28 ( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండలం సోమారం లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సున్నా నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల 80 శాతం మంది పిల్లలకు రెండు చుక్కల పోలియో మందు వేయడం జరిగింది.

మొత్తం గ్రామంలో ఒకటి గ్రామపంచాయతీ, రెండవది గుంటూరు పల్లి హై స్కూల్ లో పోలియో చుక్కలు వేయించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని సోమవారం లోని గ్రామపంచాయతి వద్ద సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు వాలంటీర్లు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారురేపటి నుంచి జూన్ 29, 30 తేదీల్లో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి హౌస్-టు-హౌస్ సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వే ద్వారా ఇప్పటివరకు పోలియో చుక్కలు వేయించని చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా 100 శాతం లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు చేపడతారు. తల్లిదండ్రులు తమ 0--5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్మనీ, స్విట్జర్లాండ్ విద్యా పర్యటనకు ఎంపికైన పింగిళి డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సురేష్ బాబు!

**లెఫ్టినెంట్. ప్రొ. బి చంద్రమౌళి**



కాజీపేట, జూన్ 28 (వుదయం ప్రతినిధి) : జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనకు పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), హనుమకొండలోని కంప్యూటర్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, విభాగాధిపతి, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ డా. డి. సురేష్ బాబు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యాశాఖ,కళాశాల విద్యా కమీషనరేట్(సి సి ఈ), హైదరాబాద్ వారు ఈ అంతర్జాతీయ విద్యా పర్యటనకు డా. సురేష్ బాబును ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ విద్యా పర్యటనలో భాగంగా డా. డి. సురేష్ బాబు జూన్ 28 నుండి జూలై 6 వరకు జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ విద్యా పర్యటన ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచ స్థాయి ఉన్నత విద్యా విధానాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యం, పరిశోధన, వినూత్న పాఠ్య ప్రణాళికలు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలను అధ్యయనం చేయడం,అలాగే అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో విద్యా, పరిశోధనా సహకారాలను నెలకొల్పేందుకు అవగాహన ఒప్పందాలు (యం ఓ యు లు ) కుదుర్చుకునే అవకాశాలను పరిశీలించడం. ఈ పర్యటన ద్వారా పొందిన అనుభవాలు, ఉత్తమ విధానాలు తెలంగాణలో ఉన్నత విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో నాణ్యమైన బోధన, పరిశోధన, ఉపాధి ఆధారిత విద్యా విధానాల అభివృద్ధికి దోహదపడనున్నాయి. డా. డి. సురేష్ బాబు ఎంపిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు. ఈ విద్యా పర్యటన ద్వారా ఆయన అంతర్జాతీయ స్థాయి విద్యా అనుభవాలను సొంతం చేసుకుని, విద్యార్థులు, అధ్యాపకులకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. డి. సురేష్ బాబుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి. సుహాసిని, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి విద్యా పర్యటన విజయవంతంగా, ఫలవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం.

**ఎమ్మెల్యే దొంతి**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే దొంతి**

**గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి**



చెన్నారావుపేట జూన్. 28 (వుదయం న్యూస్ ప్రతినిధి ) చెన్నరావుపేట మండలంలోని మండల కేంద్రంలో ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నేడు వాటర్ ప్లాంట్ మరియు న్యూల్ బిల్డింగ్ ప్రారంభోత్సవం చేసారు.. అలాగే కోనపురం లింగాపురం గ్రామాల్లో వివో మహిళ బిల్డింగ్ శంకుస్థాపన మరియు సీసీ రోడ్డు ని ప్రారంభించారు..అనంతరం వారు మాట్లాడుతూ మహిళ ల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను ప్రోత్సహిస్తూ మహిళలును కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు..గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు మండలం లోని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి అభివృద్ధి కి బాటలు వేస్తున్నామని వారు అన్నారు .గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి జిల్లా కార్యదర్శి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ ఆయా గ్రామాల సర్పంచ్ లు కంది శ్వేతా క్రిష్ణ చైతన్య రెడ్డి మైధం రాకేశ్ పురం అనిత రాంబాబు దారా రంజిత్ రాంచంద్రు నాయక్ ఉమా మోహన్ నాయక్ భూక్య మైబు లావణ్య హనుమ నాయక్ ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మార్కెట్ డైరెక్టర్ లు కోరే కుమార స్వామి చీర అశోక్ రాధారపు ప్రతాప్ రెడ్డి ఉప సర్పంచ్ దొంతి శ్రీను ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ మచ్చిక కుమార స్వామి మాజీ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ మాజీ సర్పంచ్ లు విజయ రామరాజు మజ్జిక రాంబాబు నాయకులు బొంత శ్రీను కోరే కుమార స్వామి జున్నుతుల మహేందర్ రెడ్డి వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు